# బాప్తిస్మము మరియు ''క్రీస్తును ధరించుకొనుట''

> ''యేసు క్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాముయొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులై యున్నారు'' (గలతీ. 3:26-29).

బైబిలునందున్న అతి ముఖ్యమైన బాంధవ్యాల్లో దేవుని పిల్లలుగా ఉండడమనేది ఒకటి. ఈ జీవిత కాలంలో రాబోవు బాంధవ్యాన్ని ఆధారం చేసికొని దేవుడు వారికి సకల ఉపకారాలను చేస్తాడు (రోమా 8:17; గలతీ. 4:7).

రక్షణ కొరకును కుమారత్వం కొరకును పాత నిబంధన చట్టం మీద ఆధారపడునట్లు గలతీయులను కొందరు ఉపదేశకులు తప్పు దారి పట్టిస్తున్నందున పౌలు దీని విషయంలో అక్కర కలిగియున్నాడు. నీతిమంతులుగా తీర్చబడడమనేది యేసు క్రీస్తునందలి విశ్వాసం ద్వారా వస్తుందేగాని, ధర్మశాస్త్రంవలన కలుగదని అతడు సూచించాడు (గలతీ. 2:16). మనలను నీతిమంతులుగా చేయగల కృప ధర్మశాస్త్రము పొందలేదు; అలా చేయగలిగి ఉండినట్టయితే, క్రీస్తు మరణము నిష్ప్రయోజనమే (గలతీ. 2:21).

ధర్మశాస్త్రం యివ్వక ముందు, అబ్రాహాము ద్వారా సకల జనములను ఆశీర్వదిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు (గలతీ. 3:8; ఆది. 12:3; 22:18లను చూడు). ధర్మశాస్త్రం ఆశీర్వాదాన్ని తీసికొనిరాలేదు; దాని క్రింద ఉన్న ప్రతివానిని అది శపించింది, ఎందుకంటె కళంకం లేని విధేయతను ధర్మశాస్త్రము కోరుతుంది (3:10). ఏదియెలాగున్నా, అబ్రాహాము సంతతియైయున్న క్రీస్తు ద్వారా ఆశీర్వదిస్తానన్న దేవుని వాగ్దానాన్ని అది నిరర్థకం చేయలేకపోయింది (3:16, 17). వారు న్యాయపరులు కాదని గ్రహించడానికి సహాయపడేలా ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రం యివ్వబడింది. అబ్రాహాము సంతానమైన క్రీస్తు వచ్చేవరకు అమలులో ఉండడానికి అది యివ్వబడింది (గలతీ. 3:19).

ధర్మశాస్త్రపు ఏర్పాటు ప్రమాణాలనిస్తుంది. వాటిని అతిక్రమించినట్లయితే, చట్టాన్ని మీరినవారుగాను, నీతిలేనివారుగాను ప్రజలు చేయబడతారు. క్రీస్తు ద్వారా సాధ్యం చేయబడిన కృప మాత్రమే పాపులను నీతిమంతులుగా చేయగలదు. ధర్మశాస్త్రము యొక్క ఏర్పాటు జీవమును ప్రసాదించగలిగినట్లయితే, నీతి ధర్మశాస్త్రం ద్వారా వచ్చియుండేదే (3:21). కృపచే పదును పెట్టబడని ధర్మశాస్త్ర విధానం దాని క్రింద ఉన్నవారిని కేవలం శపించగలదు. ఎందుకంటే

ధర్మశాస్త్రాన్ని ఎన్నడూ మీరకుండ తన క్రింద ఉండగలవారిని మాత్రమే ఆ నియమం నీతిమంతులుగా చేయగలదు (3:10). మనలో ఎవడును ధర్మశాస్త్రాన్ని బట్టి నీతిమంతులుగా తీర్చబడలేం, ఎందుకంటే మనమందరం పాపం చేశాం (3:21, 22; రోమా 3:23 చూడు). చట్టాన్ని మీరినవారంగా, యేసుక్రీస్తను వేరొకని క్రియవలన మాత్రమే మనం నీతిమంతులంగా చేయబడతాం, ఆయన పనిమీదనే మనం ఆధారపడాలి (3:22). కఠినమైన చట్టపు విధానంలో మన స్వంత క్రియలపై మనం ఆధారపడలేం.

క్రైస్తవులేమి, క్రైస్తవేతరులేమి అందరు ఏదో ఒక విధమైన చట్టానికి బద్ధులై ఉంటారు, లేకుంటే పాపులే ఉండరు. ''ధర్మశాస్త్రము లేని యెడల అతిక్రమమును లేకపోవును'' (రోమా 4:15). ఎక్కడ అతిక్రమము లేదో అక్కడ కృప అవసరం కూడా ఉండదు. క్రైస్తవ యుగంలో మనము క్రీస్తు నియమము క్రింద ఉన్నాం (1 కొరింథీ. 9:21; గలతీ. 6:2). క్రీస్తు యేసు ద్వారా వచ్చిన కృపతో మనము దీవించబడినవారమై యున్నాం – ధర్మశాస్త్రంవలన ప్రసాదింపబడినది కృప కాదు (గలతీ. 5:4). ఆయన మరణం ద్వారా, తనకు ముందు జీవించినవారికిని (హెబ్రీ. 9:15), సర్వలోకానికిని (1 యోహాను 2:2), సకల (తరములలో) యుగములలో ఉన్నవారికందరికిని కృప లభ్యమౌతుంది.

రక్షకుడుగా ప్రభువైన యేసు అవసరమని బోధించడమే ధర్మశాస్త్ర ఉద్దేశం (గలతీ. 3:24). మన స్వనీతి కార్యాల ద్వారా మనం నీతిమంతులం కాలేమని గ్రహించడానికి ధర్మశాస్త్రం సహాయం చేస్తుంది – ఆయన క్రియయందలి విశ్వాసం ద్వారానే మనకు నీతి కలుగుతుంది. ఇప్పుడు తనయందలి విశ్వాసం ద్వారా నీతిని సాధ్యం చేయడానికి క్రీస్తు అవతరించాడు. మనము యికను ధర్మశాస్త్రమనే ''బాలశిక్షకుని'' క్రింద ఉండము (3:25).

ఇశ్రాయేలీయులను మాత్రమే దేవుని నిబంధన ప్రజలనుగా ధర్మశాస్త్రము గుర్తిస్తుంది. వారు బాప్తిస్మము పొందినప్పుడు, – యూదులు అన్యజనులు ఒకే విధంగా – ఇప్పుడు క్రీస్తునందలి విశ్వాసం ద్వారా దేవుని పిల్లలు కాగలరు (3:26, 27). జాతీ, సాంఘీక అంతస్థు లేక యితర భౌతిక ప్రత్యేకతలు ఎన్ని ఉన్నా, మనమందరము క్రీస్తునందు ఏకమైయున్నాం (3:28).

## ''యేసు క్రీస్తునందలి విశ్వాసము ద్వారా దేవుని కుమారులు'' (3:26)

పౌలు ప్రకారము, క్రీస్తులోనికి ప్రవేశించి క్రీస్తునందు దేవుని కుమారులుగా రూపొందే గడియ బాప్తిస్మం పొందినప్పుడే. క్రీస్తులోనికి ప్రవేశించడంవలన, మనం దేవుని పిల్లలమవ్వడం మాత్రమే కాదు, ఆయన స్వభావంలో పాలివారమౌతాం. ''కీస్తునందు అనే ప్రయోగాన్ని ప్రతిపాదన అంతటికి యుక్తమైనదిగా తీసికోవాలి మరియు మిగిలిన స్థలాల్లో పౌలు ఆ సూత్రాన్ని ఉపయోగించిన తీరునే వ్యాఖ్యానించాలి, అంటే, క్రీస్తుతో సన్నిహిత సంబంధ బాంధవ్యం మరియు ఆయన సహవాసంలో చేర్చబడడం.''[1]

జాన్ ఆర్. డబ్ల్యు. స్కాట్ అదే తలంపును సున్నితంగా చెప్పాడు:

> మనము దేవుని వారసులమై ఉండాలంటే, అప్పుడు ''విశ్వాసం ద్వారా ... మనము క్రీస్తు

> యేసునందుండాలి'' (26వ వచనం), అది ''క్రీస్తుయేసునందలి విశ్వాసము''చేత అని (KJV) అలవాటైన దానికంటెను శ్రేష్ఠమైన భాషాంతరీకరణయైయున్నది. ఆ విశ్వాసం ద్వారానే మనం క్రీస్తులో ఉన్నాం, మరియు క్రీస్తులో ఉండడం ద్వారా మనము దేవుని కుమారులమైయున్నాం.[2]

''క్రీస్తునందు'' అనే ప్రయోగాన్ని గూర్చి జేమ్స్ డి. డన్ యిలా వ్రాశాడు,

> సందర్భంనుండి దాని బలము లేక శక్తి కూడా స్పష్టంగానే ఉంది. ''క్రీస్తు లోపలికి'' అనేది ''క్రీస్తులోనికి'' అనే 26వ వచనాన్ని వివరిస్తుంది. ''క్రీస్తులోనికి బాప్తిస్మము పొందడం'' ద్వారా వారు ''క్రీస్తునందున్నారు.'' అయితే ''క్రీస్తులోనికి'' అంటే ''లో'' (''నందు'') రూపొందునట్లు వారి కార్యాలచే వారి జీవితాలు మరియు గమ్యాలు, చివరికి వారి పోలిక లేక సమత్వము క్రీస్తుతో కట్టబడి ఉంటాయి.[3]

గలతీ పత్రికలో మామూలుగా పౌలు ''విశ్వాసము'' (faith) అనేదానికి ముందు ''ఆ విశ్వాసము'' (the faith) అంటూ ముఖ్యాభిప్రాయపు భావంలో ఉపయోగిస్తాడు. ''ఆ విశ్వాసం'' (the faith) అనే ప్రయోగం, జార్జి డంకన్ సూచించినట్టు, ''ఆ పత్రిక యొక్క ఆరంభ కాలంలో, 'ధర్మశాస్త్రం' (the Law) అనేది పాతదాన్ని పేర్కొన్నట్టు, క్రొత్త మతానికి ప్రాక్టికల్‌గా యిది పేరుగా నిలిచింది.''[4]

''ఎందుకనగా క్రీస్తుయేసునందు, విశ్వాసం ద్వారా మీరందరు దేవుని కుమారులై యున్నారు'' అని గలతీ. 3:26 తర్జుమా చేయబడింది (Revised Standard Version); ''క్రీస్తునందలి విశ్వాసం ద్వారా మీరందరు దేవుని పిల్లలైయున్నారు'' (McCord's New Testament). ఈ రెండు తర్జుమాలను కలిపి, ఈ వచనానికి అక్షరార్థమైన భాషాంతరీకరణం: ''ఎందుకంటె ఆ విశ్వాసం (the faith) ద్వారా మీరందరు దేవుని కుమారులై యున్నారు'' (అని చేయవచ్చు).

ప్రభువైన యేసు మనకు ఇచ్చిన ఆ విశ్వాసం ద్వారా, ఆయనయందు మనం దేవుని కుమారులం కాగలం. దేవుని కుమారులం అవడానికి క్రీస్తులోనికి మనం ప్రవేశించే గడియ బాప్తిస్మమే.

## ''క్రీస్తులోనికి బాప్తిస్మం పొందిన మీరందరు''
## (3:27ఎ)

క్రైస్తవులు బాలశిక్షకుని క్రింద ఉండరు, ''ఎందుకంటె'' (గ్రీకు పదం *gar* అంటే ''వివరణగా''[5] విశ్వాసంచేత మనం దేవుని కుమారులం. ఇందులో గుప్తమైందేమంటే – క్రైస్తవ యుగంలో, మనం సంరక్షకునిచేత చెయ్యి పట్టుకొని నడిపింపబడిన పిల్లలం కాదు. (Gk.: *paidagogos* 24, 25 వచనాల్లో) ''పౌలు కాలంలో, 'బాల శిక్షకుడు' అనేవాడు గ్రీకు, రోమీయుల కుటుంబాలలో నియమింపబడే ఒక బానిస. ఇంటిలోను యింటి వెలుపటను యుక్త వయస్సు రాని బిడ్డను పర్యవేక్షణ చేయడమే అతని ఉద్యోగం.''[6]

“Pedagogue” ను ఎఫ్. ఎఫ్. బ్రూస్ యిలా వివరిస్తున్నాడు:

> … దాది సంరక్షణను అతడు విడిచిన నాటినుండి, స్వతంత్రుడుగా పుట్టిన బాలుడు ఎక్కడికి వెళ్లినా, నూతనమైన బానిస సేవకుడు వానివెంట వెళ్లతాడు. వానిని బడికి తీసికొని వెళ్లడం… అక్కడ వానికొరకు వేచియుండడం, … తరువాత వానిని యింటికి తీసికొని వెళ్లడం, తాను నేర్చుకున్న పాఠాన్ని అప్పచెప్పించు కొంటూ వాని జ్ఞాపక శక్తిని పరీక్షించడం అతని బాధ్యతయై ఉంటుంది. ఆ బాలుని వయస్సు తక్కువగా ఉన్న కాలంలో, ఆ *paidagogos* వాని స్వాతంత్ర్యం మీద అవసరమైన పరిమితులను నియమిస్తాడు, వయస్సు వచ్చినప్పుడు, వాని స్వాతంత్ర్యాన్ని బాధ్యతను ఉపయోగించుకునేలా వానిని వదలి పెట్టతాడు.[7]

‘‘బాలశిక్షకుడు’’ అంటే యింటిలోని బానిస. బిడ్డను ఉపాధ్యాయుని వద్దకు నడిపించడంతో వాని సంరక్షణ చర్యలు అంతమౌతాయి.

అదేవిధంగా, ధర్మశాస్త్రం “pedagogue” యింటనుండు బానిసగా, మనలను క్రీస్తు వద్దకు నడిపించడానికి నియమించబడిందే. క్రీస్తు ప్రభువు వచ్చినందున, మన సంరక్షకునిగా ధర్మశాస్త్రం ఇక అవసరం ఉండదు. ఇప్పుడు క్రీస్తునందలి విశ్వాసం ద్వారా మనము దేవుని కుమారులమై ఉండి (గలతీ. 4:6, 7), మనము కుమారుల యొక్క స్వాతంత్ర్యాన్ని, ఆశీర్వాదమును అనుభవించగలం (గలతీ. 3:26, 27).

పిల్లలంగా మారడంలో విశ్వాసం ద్వారా క్రీస్తు యొక్క పోలికగల కుటుంబం మనకుండాలి. ‘‘ఎందుకంటె’’ క్రీస్తులోనికి బాప్తిస్మం పొందడంతో మనము క్రీస్తును ధరించుకొన్నవారమౌతాం. అంటే, మనం ఆయన స్వభావాన్ని తీసికొంటాం (గలతీ. 3:26, 27). పౌలు ఏమంటున్నాడంటే, బాప్తిస్మం పొందే సాధనంవలన, మనం దేవుని పిల్లలమౌతాం, పిల్లలు తమ తల్లిదండ్రుల స్వభావాన్ని ఎలా పొందుతారో అలాగే దేవుని పిల్లలంగా దేవుని స్వభావాన్ని పొందుతాము. ఆ విశ్వాసానికి మనం లోబడితే, బాప్తిస్మము ఈ ఫలితాలను సాధిస్తుంది.

## ‘‘క్రీస్తును ధరించుకొనియున్నారు’’ (3:27బి)

మనము ‘‘దేవుని కుమారులము’’ అయ్యామంటే, దేవుని స్వభావం గలవారమైయున్నామనే భావన ‘‘క్రీస్తును ధరించుకొనియున్నారు’’ అనే ప్రయోగంలో యిమిడియుంది (గలతీ. 3:27). ఒక రచయిత ఈ నిర్వచనమిచ్చాడు:

> అలంకార రూపంగా ‘‘ధరించుకొనడం’’ అనే ప్రయోగానికి అర్థం సూచింపబడిన ‘‘వ్యక్తియొక్క శీలాన్ని లేక స్థితిని పైన వేసికొనుట,’’ లేక ‘‘సూచింపబడిన’’ వ్యక్తివలె అగుట. క్రీస్తును ధరించుకొనడం అంటే క్రీస్తువలె అవడం, ఆయన శీలాన్ని ఒకడు తనమీద వేసికొనడం, (దేవుని కుమారుడుగా) దేవుని యెదుట అతని స్థితి.[8]

హెర్మన్ ఎన్. రిడ్డెర్స్‌బో యిలా వ్యాఖ్యానించాడు:

> ఒకడు వస్త్రమును ధరించుకొనునట్లుగా (లేక తొడుగుకొనినట్లుగా: సాత్వికమైన తర్జుమా కూడ, కావలెననే కొందరు) తొడుక్కునేవానిని బాగా చుట్టబెట్టుకొని యుంటుంది, మరియు అతని ఆకారాన్ని, అతని జీవితాన్ని నిరూపిస్తుంది, గనుక క్రీస్తులోనికి బాప్తిస్మం పొందిన వ్యక్తి బాగా పూర్తిగా క్రీస్తులోనికిని, ఆయనచే తేబడిన రక్షణలోనికిని తీసికొనబడతాడు.[9]

జార్జి ఎస్. డంకన్ యిలా అన్నాడు,

> ధరించుకొనేవాడు తాను ధరించుకొన్న దానితో సూక్ష్మమైన విధానంలో గుర్తింప బడతాడు. ... ఆలాగుననే, ఒక మనిషి బాప్తిస్మం పొందినప్పుడు, క్రీస్తుతో తాను ఎంత అధికంగా గుర్తింపబడతాడంటే యికను జీవించువాడు అతడు గాక క్రీస్తే తనయందు జీవించును. గతంలో ఆ వ్యక్తి ఏలాటివాడైయున్నప్పటికి, క్రీస్తునందు అతడు నూతన సృష్టి.[10]

మనం ధరించే దుస్తులవల్ల మన ఆకారం ఎలా రూపొందుతుందో, అలాగే ఆయనను ధరించుకొనుట ద్వారా క్రీస్తు స్వభావాన్ని ధరించుకొంటాం. కేవలం బాహ్యమైన బాప్తిస్మం ఆచారంవల్ల కాదు, ఆత్మ సంబంధంగా ''ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృజించినవాని పోలిక చొప్పున నూతనపరచ బడుచున్న నవీన స్వభావమును ధరించుకొను'' (కొలస్సీ. 3:9, 10) కార్యంవలన సంభవిస్తుంది.

యేసు ప్రభువు ఏం చేసాడో, ఏం చెప్పాడో అన్న విషయాలమీద ఉన్న మన విశ్వాసం బాప్తిస్మానికి నడిపించితే ప్రభువు మనకు రక్షణను కుమారత్వాన్ని బహూకరిస్తాడు. బాప్తిస్మం యొక్క విలువ మీదనే ఆధారపడి ఆయన మనకు బహుమానం యివ్వడం లేదు. కార్యాచరణకు మనలను నడిపించు విశ్వాసమును బట్టి మనలను రక్షించును. బాప్తిస్మం దానికదే సంపూర్ణం కాదు. కాని నూతన జీవితాన్ని యిచ్చుటలో ముగించు యేసునందలి విశ్వాసం మీద ఆధారపడి ఉంటుంది. మనం దేవుని సంతానమైన యేసు స్వభావ లక్షణములలో కనిపించే దైవ కుటుంబాన్ని పోలి ఉంటాం.

## ''యేసు క్రీస్తునందు మీరందరు ఏకముగా ఉన్నారు''

## (3:26, 28, 29)

### బాప్తిస్మము, ఏకత్వము

గలతీయులందరు అదే కుటుంబంలో ఉన్నారని స్థిరపరచడానికి – ''మీరందరు దేవుని కుమారులైయున్నారు'' అనే ప్రయోగం పౌలుచే వినియోగింపబడింది (గలతీ. 3:26) క్రీస్తునందు సహోదరులుగా, వారి పూర్వ చరిత్ర, సాంఘిక అంతస్థు, లేక జాతి ఏమైయున్నా, వారందరు అదే ఆత్మ సంబంధమైన కుటుంబపు లక్షణములు గలవారైయున్నారు. (క్రీస్తులోనికి) బాప్తిస్మం పొందినవారందరు క్రీస్తులో ప్రవేశిస్తారని చెప్పిన తరువాత, క్రీస్తులో ఉన్నవారందరు ''ఏకముగా

ఉన్నారు'' అని పౌలు చెప్పాడు (గలతీ. 3:27, 28). బాప్తిస్మం మనలనందరిని దేవుని కుమారులనుగా చేసి, ఈ విధంగా మనలనందరిని ఏకం చేస్తుంది. అది మనలను వేర్వేరు మతపరమైన గుంపులుగా పెట్టదు గాని, ఒకే కుటుంబంలో; ఒకే శరీరంలో (1 కొరింథీ. 12:13), క్రీస్తు శరీరంలో (1 కొరింథీ. 12:27), అంటే ఆయన సంఘంలో (కొలస్సీ. 1:18) పెట్టుతుంది.

నేడు ఆయా రకాలైన బాప్తిస్మాలు ఆచరింపబడుతున్నాయి, అవి జనులను అనేక విధములైన సంఘాల్లో పెడుతున్నాయి. క్రొత్త నిబంధన యొక్క ఒకే బాప్తిస్మము మనలను ఒకే శరీరంలో చేర్చుతుంది (ఎఫెసీ. 4:4, 5) ఆ ఒక్క బాప్తిస్మం మారు తల్లి కొడుకులు, మారు తల్లి కూతుళ్లను రూపొందించదు, కాని అది సోదరీ సోదరులను, దేవుని పిల్లలను పుట్టిస్తుంది, వారు ఒకే రకమైన లక్షణాలను కలిగియుంటారు. వారందరు అదే కుటుంబంలో, క్రీస్తునందు ఏకముగా కలిసి యున్నారు. విభజనలకు మూలము కాక, బాప్తిస్మము ఏకత్వమునకు ఉద్దేశింపబడిన కార్యమై ఉంది.

**మనము క్రీస్తునకు చెందినవారమైయున్నాం**

మనం ఆయనలోనికి బాప్తిస్మం పొందినందున మనమందరం క్రీస్తుకు చెందినవారమై ఉంటాం. అబ్రాహాముకు ఆత్మ సంబంధమైన సంతానమై ఉంటాం. అబ్రాహాము యొక్క సంతతి ద్వారా వాగ్దానం చేయబడిన దేవుని ఆశీర్వాదములకు వారసులమై ఉంటాం (3:29). మనలోనికి ప్రవేశించిన ఆహారము మనలో భాగమైయుండి మనకు చెందినదై ఎలాగుంటుందో, ఆలాగే క్రీస్తులోనికి ప్రవేశించినవారు ఆత్మ సంబంధంగా ఆయనలో ఒక భాగమైయుండి ఆయనకు చెందినవారై యుంటారు. ఆయనలోనికి బాప్తిస్మం పొందడంవలన ఆయనతో మనమిట్టి బాంధవ్యంలో ప్రవేశిస్తాం. మనం బాప్తిస్మం పొందకుంటే, మనం క్రీస్తుకు వెలుపల ఉన్నవారమే – ఆయనను మనం ధరించుకోలేదు మనం ఆయనకు చెందినవారం కాదు.

## సంగ్రహం

క్రీస్తు యొక్క విమోచనా బలియందలి విశ్వాస కార్యంగా దేవుడు బాప్తిస్మాన్ని కోరాడు. మనం బాప్తిస్మాన్ని అంగీకరించినప్పుడు, తన రక్తమందు మన పాపములను కడిగి మన జీవితాలను మార్చునట్లు విశ్వాసాన్ని వెలిబుచ్చాం. దాని భావాన్ని అర్థం చేసికొన్న వ్యక్తి యథార్థ హృదయపు విధేయతగా పొందిన బాప్తిస్మం నూతన జీవితం కలిగియుండేలా ఫలమిస్తుంది (రోమా 6:4). పొందినవాడు ''నూతనపరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొన్నవాడైయుంటాడు'' (కొలస్సీ. 3:10). దేవుని కుమారుడుగాను, క్రీస్తు స్వభావంతో వస్త్రం ధరించుకొన్నవాడుగాను (గలతీ. 3:26, 27) నూతన సృష్టిగాను అతడు రూపొందుతాడు (2 కొరింథీ. 5:17). ఒక కర్మకు ప్రత్యుత్తరం అనేదానికంటె బాప్తిస్మము మిన్నయై ఉండాలి. క్రీస్తును ధరించుకొన్న దేవుని పిల్లలుగా అది మనకు రూపాంతరం కలుగజేయాలి.

సూచనలు

[1]Daniel C. Arichea Jr. and Eugene A. Nida, *A Translator's Handbook on Paul's Letter to the Galatians* (New York: United Bible Societies, 1976), 83. [2]John R. W. Stott, *The Message of Galatians: Only One Way* (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1968), 99. [3]James D. G. Dunn, *Black's New Testament Commentaries*, vol. 9, *A Commentary on the Epistle to the Galatians*, gen. ed. Henry Chadrick (Peabody, Mass.: Hendrickson, 1995), 203. [4]George S. Duncan, *The Epistle of Paul to the Galatians*, The Moffatt New Testament Commentary, ed. James Moffatt (Grand Rapids, Mich.: Zondervan, Hodder and Stoughton, 1955), 120. [5]గలతీయులకు 3లోని ''ఎందుకనగా'' అనేది 25, 26 వచనాల మధ్యలోను, 26, 27 వచనాల మధ్య కలిపే పదంగా నిలిచియుంది. [6] Arichea and Nida, 81. [7]F. F. Bruce, *The Epistle to the Galatians: A Commentary on the Greek Text* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 182. [8]Arichea and Nida, 84. [9]Herman N. Ridderbos, *The Epistle of Paul to the Churches of Galatia*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1953), 148. [10]Duncan, 123.